## తిరుప్పావై ప్రవచనాలకు అనుమతి

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 1 : జిల్లాకేంద్రంలోని చక్రంగుడి శ్రీలక్ష్మీ వేంకటేశ్వరాలయంలో సేనాపతి సంపత్ కుమారాచార్యులు, సుభాష్‌నగర్ రామాలయంలో సముద్రాల శ్రీధరాచార్యులు ధనుర్మాస తిరుప్పావై ప్రవచనాలు చెప్పడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఆల్వార్ దివ్య ప్రబంధక్ ప్రాజెక్ట్ అనుమతిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 17 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ప్రవచనాలు కొనసాగనున్నాయి. గత ఆగస్టులో ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి ఈ ఇద్దరిని ప్రవచనాలు చేసేందుకు ఎంపిక చేశారు. టీటీడీ అనుమతివ్వడంపై ప్రవచనాచార్యులు హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ

కోటగిరి, డిసెంబర్ 1 : మండలంలోని ఎత్తొండలో సతీశ్ ఇంటి వద్ద అయ్యప్ప మాలధారులు పడిపూజను వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి 7 గంటలకు గణపతి పూజతో ప్రారంభమైన పడిపూజ 11 గంటలకు ముగిసింది. ఈ పడిపూజకు కోటగిరి, పోతంగల్, కొత్తపల్లి, రుద్రూర్‌తో పాటు వివిధ గ్రామాల నుంచి మాలధారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయ్యప్ప నామస్మరణతో ఎత్తొండ మార్మోగింది. అనంతరం మాలధారులకు శాస్త ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు, మాలధారులు పాల్గొన్నారు.

## 4న రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 1 : రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం, సరస్వతీరాజ్ హరిదా ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు హరిదా రచయితల సంఘం అధికార ప్రతినిధి నరాల సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఆర్మూర్‌రోడ్‌లోని నవ్యభారతి గ్లోబల్‌స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ అమృతలత, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్, నవ్యభారతి విద్యాసంస్థల చైర్మన్ క్యాతం సంతోష్‌కుమార్ తదితరులు హాజరుకానున్నట్లు వివరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి కవులు, కవయిత్రులు కవితాగానం చేస్తారని, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అటవీ భూమిని పరిశీలించిన అధికారి



భూమిని పరిశీలిస్తున్న అటవీ శాఖ రేంజ్ అధికారి రవిమోహన్ భట్

డిచ్‌పల్లి, డిసెంబర్ 1 : మండలంలోని నక్కలగుట్ట తండా పరిధిలోని నడిమితండా వద్ద ఉన్న అటవీ ప్రాంత భూమిని అటవీశాఖ రేంజ్ అధికారి రవిమోహన్ భట్ శుక్రవారం పరిశీలించారు. కొందరు అక్రమంగా భూమిని దున్నగా.. పరిశీలించి, వివరాలను నమోదు చేసుకున్నారు. ఆయన వెంట సెక్షన్ అధికారి మానస, సాయికృష్ణ, బీట్ అధికారులు ప్రవీణ్, సాయికృష్ణ, బేస్‌క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్రస్థాయి నృత్యోత్సవంలో విజయ్ పాఠశాల విద్యార్థినులు



విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ అమృతలత

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 1 : కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా బెంగళూరులోని రవీంద్ర కళాక్షేత్రంలో కార్తీక నృత్యనీరాజన కార్యక్రమాన్ని ఇటీవల నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి నృత్యోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని విజయ్ హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న జి.వైభవికృత, 10వ తరగతి చదువుతున్న సీహెచ్.సాన్వి పాల్గొని ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత, కరస్పాండెంట్ వి.ప్రభాదేవి విద్యార్థినులను శుక్రవారం అభినందించారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి




కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సీనియర్ జడ్జి పద్మావతి



కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 1 : నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా జిల్లా సీనియర్ జడ్జి, సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ పద్మావతి హాజరై మాట్లాడారు. ప్రస్తుతం హెచ్ఐవీ తగ్గు ముఖం పట్టినప్పటికీ.. ప్రతిఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పూర్తిస్థాయిలో హెచ్ఐవీని నివా రించగలుగుతామని అన్నారు. ఎయిడ్స్ నివారణ కోసం కృషిచేస్తున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. హెచ్ఐవీ సోకిన వారి పట్ల వివక్ష చూపవద్దని, వారి హక్కులకు భంగం కలుగకుండా నడుచుకోవాలని సూచించారు. డీఎం

**జిల్లా సీనియర్ జడ్జి, సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ పద్మావతి**

హెచ్‌వో సుదర్శనం మాట్లాడుతూ.. తమ వంతు కృషిగా ఈ ఏడాది కొందరు ట్రాన్స్‌జెండర్లు, సెక్స్‌వర్కర్లకు ఉద్యో గాలు ఇప్పించామని తెలిపారు. జిల్లాలో 5.4 శాతం నుంచి 0.39 శాతం వరకు ఎయిడ్స్ వ్యాధిని తగ్గించగలిగామని, తల్లి నుంచి బిడ్డకు రాకుండా కాపాడగలుగుతున్నామని తెలి పారు. జిల్లాను జీరో హెచ్ఐవీగా చేయడానికి కృషిచేస్తున్నా మని చెప్పారు. కళాశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, పోస్టర్ మేకింగ్, రంగోలి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి జడ్జి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏసీపీ కిరణ్‌కుమార్, జీజీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, డీడబ్ల్యూవో రసూల్‌బీ, జైలర్ రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌వైకే కో–ఆర్డినేటర్ శైలి బెల్లాల్, డాక్టర్ దివ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మో హన్, డాక్టర్ అనుపమ, స్నేహ సొసైటీ పీడీ సిద్దయ్య, డీపీఎం సుధాకర్, జిల్లా టీబీ హెచ్ఐవీ కో–ఆర్డినేటర్ రవి గౌడ్, నిజాం అభయ, వర్ల్డ్ చైల్డ్ ఫండ్ ఇండియా, సూర్య ఆరోగ్య సంస్థ, సాధి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా వైద్యాగ్యోశాఖ సిబ్బంది, జిల్లా ఎయిడ్స్ నివారణ నియం త్రణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా తిరు కల్యాణం

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 1 : జిల్లాకేంద్రం లోని పలు రామాలయాల్లో సీతారామ కల్యాణ వేడు కలను శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీరామచంద్రుని జన్మనక్షత్రం పునర్వసు పురస్కరించు కొని కల్యాణం నిర్వహించినట్లు పండితులు తెలిపారు. సుభాష్‌నగర్ శ్రీరామాలయంలో ఆలయ అర్చకుడు తులసీ మురళీ కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో తిరు కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సరళా మహేందర్ రెడ్డి, శోభ, విశాలినీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవీమాతకు గాజుల పూజ

నిజామాబాద్ కల్చరల్, డిసెంబర్ 1 : నగరంలోని నీలకం ఠేశ్వరస్వామి ఆలయంలో కొలువైన మహాలక్ష్మీమాతను శుక్ర వారం 10వేల గాజులతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక బహుళ పంచమి పురస్కరించుకొని ప్రత్యేకపూ జలు చేశామని ఆలయ అర్చకుడు మకరంద్ సకాయ్ తెలి పారు. పంచమి తిథి లక్ష్మి, సరస్వతీ మాతలకు ప్రీతికరమైన తిథి అని తెలిపారు. కార్తీకమాసంలో లక్ష్మీదేవిని గాజులతో పూజిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని చెప్పారు. కార్యక్ర మంలో ఆలయ ఈవో వేణు, అర్చకులు, మహిళలు పాల్గొ న్నారు. పూజలనంతరం మహిళలకు తీర్థ ప్రసాదాలు, గాజు లను పంపిణీ చేశారు.



గాజుల అలంకరణలో అమ్మవారు

# ధర్పల్లికి కొత్తందాలు

- చురుగ్గా కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



ధర్పల్లి మండల కేంద్రంలో తుది దశకు చేరుకున్న రోడ్డు విస్తరణ పనులు

ధర్పల్లి, డిసెంబర్ 1 : మండలకేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా కొనసాగుతూ పూర్తి కావస్తున్నాయి. దీంతో ధర్పల్లి రూపురేఖలు మార్చుకొని కొత్తందాలను సంతరిం చుకోనున్నది. మండలకేంద్రంలో ప్రధాన రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనుల కోసం రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రూ. 6.5 కోట్లు మంజూరు చేయించారు. నిధుల మంజూరు అయిన వెంటనే పనులను సైతం ప్రారం భించారు. దీంతో మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా నుంచి ధర్పల్లి పోలీస్‌స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. నిన్న, మొన్నటివరకు సింగిల్ లైన్ రోడ్డుతో ప్రయాణానికి ఇబ్బందిగా ఉండేది. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులతో వాహనదారులకు ఇబ్బంది తొలగనున్నది. సెంట్రల్ లైటింగ్‌కు రెండు వైపులా డబుల్ లైన్ తారు రోడ్డు వేస్తున్నారు. దీంతో తెలంగాణ తల్లి నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ఎల్లప్పుడూ ట్రాఫిక్‌తో ఉండే రోడ్డు విశాలంగా కనిపిస్తున్నది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ చురుగ్గా కొనసాగుతు న్నాయి. పనులు పూర్తయితే మండల కేంద్రం కాంతులీన నున్నది.

### తగ్గనున్న ప్రమాదాల సంఖ్య..

రోడ్డు విస్తరణ పనులతో రోడ్డు ప్రమాదాలు తగ్గనున్నా యని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు విశాలంగా మారుతుండడంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. సింగిల్ లైన్ రోడ్డుతో ద్విచక్రవాహనదారులు రద్దీగా ఉండే ఈ రోడ్డుపై తరచూ ప్రమాదాల బారిన పడేవారు. రూ. 6.5 కోట్లతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు చేపడుతుండడంతో ప్రమాదాలు దూరం కావడంతో పాటు మండల కేంద్రం సుందరంగా మారనుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయని, సెంట్రల్ లైటింగ్ పనులను సైతం త్వర లోనే పూర్తి చేయిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. ఎన్నో ఏండ్ల నుంచి ఎదురుచూస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తికావస్తుండడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



మండల కేంద్రంలో రోడ్డు విస్త రణ, సెంట్రల్ లైటింగ్ పనుల కోసం రూ. 6.5 కోట్లు మంజూరు చేయిం చిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు కృతజ్ఞతలు. రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తున్నాం. సెంట్రల్ లైటింగ్ పను లను కూడా త్వరగా పూర్తి చేయిస్తాం. ఈ పనులు పూర్తయితే మండల కేంద్రం సుందరంగా మారుతుంది.

–నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, ధర్పల్లి ఎంపీపీ

### సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టడం హర్షణీయం



మండల కేంద్రంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కృషి ఫలితంగా రూ. 6.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టడం హర్షణీయం. రోడ్డు విస్తరణతో ధర్పల్లి గ్రామం పట్టణాన్ని తలపిం చనున్నది. గతంలో మండల కేంద్రంలోని ప్రధాన ప్రాంతం ఎల్ల ప్పుడూ రద్దీగా ఉండేది. ప్రస్తుతం చేపట్టిన రోడ్డు విస్తరణ పనులతో విశాలంగా కనిపిస్తున్నది. రోడ్డు విస్తరణతో ప్రమా దాలు సైతం తగ్గుముఖం పడుతాయి. పనులు పూర్తికావస్తుం డడం సంతోషంగా ఉన్నది.

– ఎండీ నజీర్, ధర్పల్లి